# భీమేశ్వరరావుకు బాల సాహిత్య పురస్కారం

- మోహన్‌రావుకు యువ పురస్కార్-2019
- కేంద్ర సాహిత్య అకాడమీ వెల్లడి

ఈనాడు, దిల్లీ: కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార్-2019, యువ పురస్కార్-2019లను ప్రకటించింది. త్రిపుర రాజధాని అగర్తలలో శుక్రవారం అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్ర శేఖర కంబారా అధ్యక్షతన సమావేశమైన కమిటీ అంగ్రం, హిందీతో పాటు ప్రాంతీయ భాషలకు సంబంధించి 22 మంది రచయితలను బాల సాహిత్య పురస్కారాలకు, 23 మందిని యువ పురస్కారాలకు ఎంపిక చేసింది. తెలుగు భాషలో బాల సాహిత్య పురస్కార్-2019కు రచయిత బెలగం భీమేశ్వరరావు ఎంపికయ్యారు. ఆయన రచన 'తాత మాట వరాల మూట' చిన్న కథలు పుస్తకానికి గాను ఈ పురస్కారం దక్కింది. బాల సాహిత్యానికి విశేష సేవలు అందించే రచయితకే ఈ పురస్కారం అందజేస్తారు. 35 ఏళ్ల లోపు రచయితలకు ఇచ్చే సాహిత్య అకాడమీ యువ పురస్కార్-2019కు గడ్డం మోహన్‌రావు ఎంపికయ్యారు. ఆయన రచించిన 'కొంగవాలు కత్తి' నవల అవార్డుకు ఎంపికైంది. విజేతలకు తామ్ర పత్రంతో పాటు రూ.50 వేల నగదును ప్రదానం చేస్తారు.

## పాత్రికేయుడు కృష్ణారావుకు అనువాద పురస్కార ప్రదానం

కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు అందుకున్నారు. అగర్తలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ కంబారా పురస్కార జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదును కృష్ణారావుకు అందజేశారు. డోగ్రీ భాషలో పద్మ సచిదేవ రచించిన కవితలను ''గుప్పెడు సూర్యుడు.. మరికొన్ని కవితలు'' పేరిట తెలుగులో అనువదించినందుకు గాను కృష్ణారావుకు ఈ ఏడాది జనవరిలో అకాడమీ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ప్రశంసా పత్రాన్ని చదివి కృష్ణారావును సభకు పరిచయం చేశారు. డోగ్రీ భాషలోని కవితలను కేంద్ర మాజీ మంత్రి కరణ్‌సింగ్ ఆంగ్లంలోకి తర్జుమా చేయగా.. కృష్ణారావు తెలుగులోకి అనువదించారు. కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షుడు మాధవ్ కౌశిక్, ప్రముఖ హిందీ రచయిత గోవింద్ మిశ్రా, కవి వాడ్రేవు చిన వీరభద్రుడు, పలు భాషల కవులు, రచయితలు పాల్గొన్నారు.

## 'బిందు'కు గౌరవం: మోహన్‌రావు

# తెలుగు రచయితలకు సాహిత్య అవార్డులు

- గడ్డం మోహన్‌రావుకు యువ పురస్కారం
- భీమేశ్వరరావు బాల సాహిత్యంలో అవార్డు

సాక్షి, న్యూఢిల్లీ /పార్వతీపురం: కేంద్ర సాహిత్య అకాడమీ శుక్రవారం ఈ ఏడాదికి గాను బాల సాహిత్య పురస్కారాలు, యువ పురస్కారాలు ప్రకటించింది. పురస్కార గ్రహీతల ఎంపికకు అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర్ కంబర్ నేతృత్వంలోని ఎగ్జిక్యూటివ్ బోర్డు అగర్తలాలో ఆమోదముద్ర వేసింది. ఇద్దరు తెలుగు రచయితలు అకాడమీ పురస్కారాలకు ఎంపికయ్యారు.



అవార్డు అందుకుంటున్న కృష్ణారావు

డాక్టర్ గడ్డం మోహన్‌రావుకు 'కొంగవాలు కత్తి' తెలుగు నవలా రచనకు గాను సాహిత్య అకాడమీ యువ పురస్కారం–2019 లభించింది. 'తాత మాట వరాల మూట' కథా సంపుటి రచించిన బెలగం భీమేశ్వరరావును బాల సాహిత్య పురస్కారం దక్కింది.



భీమేశ్వరరావు



గడ్డం మోహన్‌రావు

**చిందు 'కళ'కు అక్షర రూపమిచ్చిన గడ్డం**

నల్గొండ జిల్లాకు చెందిన గడ్డం మోహన్‌రావు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. చిందు భాగవతం కళాకారుల జీవితాలకు అక్షర రూపం ఇస్తూ మోహన్‌రావు కొంగవాలు కత్తి, చిందు జాంబవ పురాణం, నేను చిందేస్తే.. అనే మూడు పుస్తకాలను రచించారు. అంతరించిపోతున్న చిందు కళను, ఈ కళను వృత్తిగా స్వీకరించిన వారి జీవితాలను ఈ పుస్తకాల ద్వారా భావితరాలకు పరిచయం చేశారు.

**బాల సాహిత్యంలో 'భీముడు':** విజయనగరం జిల్లా పార్వతీపురం పట్టణానికి చెందిన భీమేశ్వరరావు నాలుగు దశాబ్దాలుగా బాల సాహిత్యంపై విశేష కృషి చేస్తున్నారు. ఈయన గతంలో మంచిపల్లి సత్యవతి స్మారక బాల సాహిత్య పురస్కారం, డాక్టర్ ఎన్.మంగాదేవి బాల సాహిత్య పురస్కారం, విజ్ఞాన వివర్ధిని బాల సాహిత్య పురస్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి బాల సాహిత్య కీర్తి పురస్కారాలను అందుకున్నారు. భీమేశ్వరరావు రచించిన కొన్ని రచనలను మహారాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలుగా చేర్చింది.

**పురస్కారాన్ని అందుకున్న కృష్ణారావు**

ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ఎ.కృష్ణారావు కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని అందుకున్నారు. 2018 ఏడాదికి గానూ కృష్ణారావు అనువదించిన 'గుప్పెడు సూర్యుడు మరికొన్ని కవితలు' కవితాసంపుటికి కేంద్ర సాహిత్య అనువాద పురస్కారం వరించింది. శుక్రవారం త్రిపుర రాజధాని అగర్తలాలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అకాడమీ ఛైర్మన్ చంద్రశేఖర్ కంబర్ చేతుల మీదుగా కృష్ణారావు అవార్డుతో పాటు రూ.50 వేల నగదు బహుమానాన్ని అందుకున్నారు.

సాక్షి
Sat, 15 June 2019
https://epaper.sakshi.com/c/40375811

# साहित्य अकादमी बाल पुरस्कारों की हुई घोषणा

**जागरण संवाददाता, नई दिल्ली :** साहित्य अकादमी ने बाल व युवा साहित्य पुरस्कारों की घोषणा कर दी है। हिंदी भाषा में कविता संग्रह 'बाघ और सुगना मुंडा की बेटी' के लिए अनुज लगून को युवा साहित्य पुरस्कार और कहानी 'काचू की टोपी' के लिए गोविंद शर्मा को बाल साहित्य पुरस्कार दिया जाएगा। चयन समिति द्वारा अनुशंसित पुरस्कारों के लिए शुक्रवार को अगरतला में साहित्य अकादमी के अध्यक्ष डॉ. चंद्रशेखर कंबार की अध्यक्षता में अकादमी के कार्यकारी मंडल ने स्वीकृति दी।

युवा पुरस्कार के तहत 23 भारतीय भाषाओं में 11 कविता संग्रह, छह कहानी संग्रह, पांच उपन्यास और साहित्यिक आलोचना की कृति को पुरस्कार दिए जाएंगे। वहीं, 22 लेखकों को साहित्य अकादमी बाल साहित्य पुरस्कार के लिए अनुमोदित किया गया। बाल साहित्य पुरस्कार उन्हीं पुस्तकों से संबंधित है, जो एक जनवरी 2013 से 31 दिसंबर 2017 के मध्य पहली बार प्रकाशित हुई। इसके अंतर्गत अंग्रेजी में पुस्तक 'इंडिया थ्रू आर्केलॉजी : एक्सवेटिंग हिस्ट्री (इतिहास) के लिए देविका कारिअप्पा, पंजाबी में उपन्यास 'एलियंस दी धरती ते' के लिए पवन हरचांदपुरी व उर्दू में कहानी 'साइंस के दिलचस्प मजामीन' के लिए मोहम्मद खलील समेत अन्य लेखकों को ताम्रफलक और 50,000 रुपये का चेक 14 नवंबर 2019 को विशेष समारोह में प्रदान किए जाएंगे।

युवा साहित्य पुरस्कार उन लेखकों को दिया गया, जिनकी उम्र एक जनवरी 2019 को 35 वर्ष या उससे कम है। इस श्रेणी में पंजाबी उपन्यास 'वक्त बितेया नहीं' के लिए यदविंदर सिंह संधू, संस्कृत में कविता संग्रह 'वाग्विलासिनी' के लिए युवराज भट्टाराई व उर्दू उपन्यास 'लफ्जों के लहू' के लिए सलाम अब्दुस समद समेत अन्य भाषाओं के पुरस्कृत युवा साहित्यकारों को ताम्रफलक और 50 हजार रुपये की राशि समारोह में दी जाएगी।

Hindu, 25-6-19, P. 13

# 45 writers to get Sahitya Akademi awards

## Bal and Yuva Puraskars announced

SPECIAL CORRESPONDENT
NEW DELHI

Twenty-two writers across languages were selected for Sahitya Akademi's Bal Sahitya Puraskar 2019, the Union Ministry of Culture said on Friday.

The Akademi also selected 23 writers for the Yuva Puraskar 2019. This award is given to writers aged below 35.


The selection for these awards, which come with a cash prize of ₹50,000 each, was approved by the executive board of the Akademi at a meeting in Agartala on Friday, the Ministry said.

For the Yuva Puraskar, 11 books of poetry, six of short stories, five novels and one literary criticism were selected.

The Bal Sahitya Puraskar was awarded to Swmim Nasrin (Assamese), Nabanita Debsen (Bengali), Lakhminath Brahma (Bodo), Vijay Sharma (Dogri), Devika Cariapa (English), Kumarpal Desai (Gujarati), Govind Sharma (Hindi), Chandrakanth Karadalli (Kannada), Naji Munauwar (Kashmiri), Rajashree Bandodkar Karapurkar (Konkani), Malayath Appunni (Malayalam), R.K. Sanahanbi Chanu (Manipuri), Salim Sardar Mulla (Marathi), Bhabilal Lamichhane (Nepali), Birendra Kumar Samantray (Odia), Pawan Harchandpuri (Punjabi), Sanjay Chaubey (Sanskrit), Lakshman Chandra Saren (Santali), Veena Shringi (Sindhi), Devi Nachiappan (Tamil), Belagam Bheemeswara Rao (Telugu) and Mohammad Khalil (Urdu).



భీమేశ్వరరావు



మోహన్‌రావు

# బెలగం భీమేశ్వరరావుకు బాల సాహిత్య పురస్కారం

6 లో

- గడ్డం మోహన్‌రావుకు యువ పురస్కార్‌–2019
- ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ

# బెలగం భీమేశ్వరరావుకు బాల సాహిత్య పురస్కారం

- గడ్డం మోహన్‌రావుకు యువ పురస్కార్-2019
- ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ

ఈనాడు, దిల్లీ: కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార్-2019, యువ పురస్కార్-2019లను ప్రకటించింది. త్రిపుర రాజధాని అగర్తలలో శుక్రవారం అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్ర శేఖర కంబారా అధ్యక్షతన సమావేశమైన కమిటీ ఆంగ్లం, హిందీతో పాటు ప్రాంతీయ భాషలకు సంబంధించి 22 మంది రచయితలను బాల సాహిత్య పురస్కారాలకు, 23 మందిని యువ పురస్కారాలకు ఎంపిక చేసింది. తెలుగు భాషలో బాల సాహిత్య పురస్కార్-2019కు రచయిత బెలగం భీమేశ్వరరావు ఎంపికయ్యారు. ఆయన రచన 'తాత మాట వరాల మూట' చిన్న కథలు పుస్తకానికి గాను ఈ పురస్కారం దక్కింది. బాల సాహిత్యానికి విశేష సేవలు అందించే రచయితకే ఈ పురస్కారం అందజేస్తారు. 35 ఏళ్ల లోపు రచయితలకు ఇచ్చే సాహిత్య అకాడమీ యువ పురస్కార్-2019కు గడ్డం మోహన్‌రావు ఎంపికయ్యారు. ఆయన రచించిన 'కొంగవాలు కత్తి' నవల అవార్డుకు ఎంపికైంది. విజేతలకు తామ్రపత్రంతో పాటు రూ.50 వేల నగదును ప్రదానం చేస్తారు.

## పాత్రికేయుడు కృష్ణారావుకు అనువాద పురస్కార ప్రదానం

కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు అందుకున్నారు. అగర్తలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ కంబారా పురస్కార జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదును కృష్ణారావుకు అందజేశారు. డోగ్రీ భాషలో పద్మ సచిదేవ రచించిన కవితలను "గుప్పెడు సూర్యుడు.. మరికొన్ని కవితలు" పేరిట తెలుగులో అనువదించినందుకు గాను కృష్ణారావుకు ఈ ఏడాది జనవరిలో అకాడమీ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ప్రశంసా పత్రాన్ని చదివి కృష్ణారావును సభకు పరిచయం చేశారు. డోగ్రీ భాషలోని కవితలను కేంద్ర మాజీ మంత్రి కరణ్‌సింగ్ ఆంగ్లంలోకి తర్జుమా చేయగా.. కృష్ణారావు తెలుగులోకి అనువదించారు. కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షుడు మాధవ్ కౌశిక్, ప్రముఖ హిందీ రచయిత గోవింద్ మిశ్రా, కవి వాడ్రేవు చిన వీరభద్రుడు, పలు భాషల కవులు, రచయితలు పాల్గొన్నారు.

## చిన్నారులే స్ఫూర్తి: భీమేశ్వరరావు

"కేవలం బాలసాహిత్యం వల్లే నాకు ఈ పురస్కారం లభించింది. ఎన్నో ఏళ్ల కృషికి ఇది గుర్తింపుగా భావిస్తున్నాను. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఆశించని పురస్కారం" అంటూ భీమేశ్వరరావు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయన రచనాప్రస్థానాన్ని 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు. '1979లో నేను ఉపాధ్యాయ వృత్తిలో చేరేంత వరకు నాకు సాహిత్యంపై ఆసక్తి లేదు. పురపాలక పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు నేను బోధిస్తున్నాను. ఆ సమయంలో పిల్లలు నా పాఠంపై కాకుండా దూరంగా చెట్టుకొమ్మపై వాలి ఉన్న చిలుకను చూస్తూ ఉండిపోయారు. దీనితో అప్పటికప్పుడు చిలకపై ఒక గేయాన్ని తయారుచేసి పాడించాను. పిల్లల్లో కొత్త ఉత్సాహాన్ని చూడగలిగాను. అప్పటి నుంచి ఏదో ఒక పాట, కథ వంటివి రాస్తూ పిల్లలను ఆనందింపచేయటం అలవాటుగా మారింది. అందువల్ల నా వరకు అయితే పిల్లలే స్ఫూర్తి" అని వివరించారు.

# മലയത്ത് അപ്പുണ്ണിക്കും അനൂജ അകത്തൂട്ടിനും കേന്ദ്ര സാഹിത്യ അക്കാദമി അവാർഡ്

ന്യൂഡൽഹി • കേന്ദ്ര സാഹിത്യ അക്കാദമിയുടെ ബാലസാഹിത്യ പുരസ്കാരം മലയത്ത് അപ്പുണ്ണിക്കും യുവ പുരസ്കാരം അനൂജ അകത്തൂട്ടിനും (50,000 രൂപ വീതം).

അനൂജയ്ക്ക് 'അമ്മ ഉറങ്ങുന്നില്ല' എന്ന കാവ്യ സമാഹാരത്തിനും മലയത്ത് അപ്പുണ്ണിക്കു സമഗ്രസംഭാവന പരിഗണിച്ചുമാണ് അവാർഡ്.

തിരൂർ സ്വദേശിയായ മലയത്ത് അപ്പുണ്ണി 2010 ലെ കേരള സാഹിത്യ അക്കാദമിയുടെ സമഗ്രസംഭാവനാ പുരസ്കാരം ഉൾപ്പെടെയുള്ള അവാർഡുകൾ നേടിയിട്ടുണ്ട്.




മലയത്ത് അപ്പുണ്ണി, അനൂജ

ഇന്ത്യൻ സ്റ്റാറ്റിസ്റ്റിക്കൽ റിസർച് ഇൻസ്റ്റിറ്റ്യൂട്ടിൽ ശാസ്ത്രജ്ഞയായ അനൂജ അകത്തൂട്ട് എഴുത്തുകാരൻ പായിപ്ര രാധാകൃഷ്ണന്റെയും നോവലിസ്റ്റും കഥാകൃത്തുമായ നളിനി ബേക്കലിന്റെയും മകളാണ്.

# Sahitya Akademi awards for two Tamil writers

## Sabarinathan to get for poetry, Devi Nachiappan for children's literature

PON VASANTH B.A
CHENNAI

Writers Sabarinathan and Devi Nachiappan have been chosen for Sahitya Akademi's Yuva Puraskar and Bal Sahitya Puraskar awards for 2019.

While Mr. Sabarinathan will get the award for his poetry collection '*Vaal* (Tail)' published in 2016, Ms. Nachiappan will receive the award for her contribution to children's literature.

Mr. Sabarinathan, who hails from Kazhugumalai in Thoothukudi district, has so far published two poetry collections. His first collection titled *Kalam Kaalam Aatam* was published in 2011, a year after he completed Electronics and Communications Engineering at Thiagarajar Engineering College in Madurai. He works with the Tamil Nadu government's Department of Employment and Training in Chennai.



Sabarinathan



Devi Nachiappan

Speaking to *The Hindu*, he said his poetry revolves around different aspects of contemporary life. Though he hails from the region famously known in Tamil literary circle as *karisal mann*, he said his work could not be classified as *karisal* literature. "My works only have glimpses of *karisal* region here and there," he said.

### Translation work

Mr. Sabarinathan, who admires the poems of Pramil, Devadevan and Devathachan in Tamil, has translated a few works of Swedish poet and Nobel Laureate Tomas Transtromer in Tamil. He has also written literary criticism. Ms. Nachiappan, 58-year-old daughter of renowned children's writer Azha. Valliappa, has written 12 books, predominantly short stories for children. She has been working as a Tamil teacher for the past 29 years at Sri Meenakshi Sundareswarar Higher Secondary School in Keelasevalpatti in Sivaganga district.

"The award is significant to me for two reasons. I am the first woman from Tami Nadu to receive Bal Sahitya Puraskar; all the previous nine awardees were men. Secondly, the award coincides with the commencement of silver jubilee year of Valliappa Ilakkiya Vattam, which is promoting children's lierature across Tamil Nadu and Puducherry," she said. Ms. Nachiappan, who began her writing career with the translation of short stories for children from foreign languages, is a recipient of the Tamil Nadu government's Dr. Radhakrishnan award for best teacher and Tamil Semmal award. Statements issued by Sahitya Akademi said the awards, which carry a cash prize of ₹ 50,000 and a copper plaque, will be presented at a function.